వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 51
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
నవంబర్ 08, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## సీఎంకు చిత్రపటం బహూకరణ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సందర్భంగా వారికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో కలిసి సీఎం సెల్ఫీ దిగిన చిత్రపటాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బహుకరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

–వరంగల్ వాయిస్, వరంగల్




# రెండో రాజధాని.. వరంగల్

- కాంగ్రెస్ రాజకీయ వ్యూహం
- చారిత్రక నగరం అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్
- వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న హస్తం పార్టీ
- బీఆర్ఎస్ ను దెబ్బతీయడమే లక్ష్యంగా అడుగులు

చారిత్రక వరంగల్ మహా నగర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. వరంగల్ రెండో రాజధాని అనే అంశాన్ని చాలా వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఎవరు అడ్డుకున్నా ఆగబోం అంటూ ప్రకటిస్తోంది. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ కు రెండో పెద్ద నగరంగా పేరుంది. వరంగల్, హనుమకొండ, కాజీపేటలతో కలిపి ట్రై సిటీగా అభివృద్ధిలో దూసుకెళ్తున్న వరంగల్ ను రెండో రాజధానిగా ప్రకటించినా ప్రకటించకపోయినా ఆ స్టేటస్ ఉంది. అయితే రెండో రాజధాని ప్రకటనల వెనుక అసలు రాజకీయం ఉందన్న చర్చ నడుస్తోంది. రాజకీయంలో ఆరితేరిన కాంగ్రెస్ నేతలు రెండో రాజధాని అంటూ ప్రజల్లో సెంటిమెంట్ రేపుతున్నారు. కేంద్రం సాయంతో మామునూర్ ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువ అయ్యే అవకాశం ఉంటుంది. అదేవిధంగా మరో మూసీ నదిని తలపిస్తున్న భద్రకాళి చెరువును పునరుద్ధరించడం ద్వారా నగరంలో ముంపు సమస్యలు తీరుతాయని, దీంతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి మైలేజీ వస్తుందన్న భావిస్తున్నారు. తద్వారా వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి అడ్రస్ లేకుండా చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

వివరాలు 2లో..



2లో..

## పూడికతీత పనులు షురూ..

- భద్రకాళి చెరువు మత్తడికి గండి
- అడ్డుకున్న మత్స్యకారులు



8లో..

## ప్రగతి పథంలో తెలంగాణ


- ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు




8లో..

## జిల్లాలో మెరుగైన వైద్యసేవలు

- రాష్ట్రంలోనే వరంగల్ ను ప్రథమ స్థానంలో ఉంచుతా
- డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు
- ఫార్మసిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



తెగులు ఎక్కువ - పంట తక్కువ
రాశులు ఎక్కువ- కాసులు తక్కువ
పెట్టుబడి ఎక్కువ - దిగుబడి తక్కువ
దిగులు ఎక్కువ- మిగులు తక్కువ
కూర్పు మార్చితే శకలాలు
చేకూరు వాంఛిత ఫలాలు

- మస్తిష్కశకలం

# రెండో రాజధాని.. వరంగల్



- కాంగ్రెస్ రాజకీయ వ్యూహం
- చారిత్రక నగరం అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్
- వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న హస్తం పార్టీ
- బీఆర్ఎస్ ను దెబ్బతీయడమే లక్ష్యంగా అడుగులు




**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** చారిత్రక వరంగల్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న ఓరుగల్లును హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తోంది. అందుకు తగ్గట్టుగా విజన్–2050 లక్ష్యంగా మాస్టర్ ప్లాన్ ను తీసుకొస్తోంది. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన వరంగల్ లో అమలులోకి తీసుకొచ్చి ఇక్కడి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ చెరగని ముద్ర వేయాలన్న ఆలోచనలతో ముందుకెళ్తోంది. వరంగల్ నగరాన్ని ముంపు నుంచి రక్షించాలంటే భద్రకాళి చెరువులో నిండుకున్న పూడిక తీయడం ఒక్కటే మార్గంగా గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు దారి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు.

## విజన్-2029..

2029 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తోంది. పార్టీ పునాదులను పటిష్టం చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. వరంగల్ లో బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా చేయడం ద్వారా లబ్ధి పొందేందుకు శ్రీకారం చుట్టారు. చారిత్రక ఓరుగల్లు అభివృద్ధిపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. వరంగల్ రెండో రాజధాని అనే అంశాన్ని చాలా వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఎవరు అడ్డుకున్నా ఆగబోం అంటూ ప్రకటిస్తోంది. కేంద్రం సాయంతో ఒకటి, రెండు సంవత్సరాల్లో మామునూర్ ఎయిర్ పోర్టుతో పాటు వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ద్వారా ఇక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేయాలని కాంగ్రెస్ భావిస్తోంది.

## రెండో రాజధాని..

రాష్ట్రంలో హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ ను అభివృద్ధి చేయడం ద్వారా రెండో రాజధానిగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. అందుకు తగిన కార్యాచరణ రూపొందిస్తోంది. వరంగల్ నగరం వరద ముంపునకు గురికాకుండా.. అన్ని చర్యలు తీసుకుంటోంది. వరద నీరు సాఫీగా వెళ్లిపోయేందుకు.. నగరవ్యాప్తంగా నాలాలను నిర్మించేలా ప్రణాళికలు రూపొందించారు. వరంగల్ జిల్లాలో నిరాధారణకు గురైన.. కాకతీయ కాలంనాటి చారిత్రాత్మక దేవాలయాలను పునరుద్ధరించి నిత్యం పూజలు జరిగేలా చర్యలు తీసుకోవడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ముందుకు సాగుతున్నారు.

## రాజకీయ ఎత్తుగడ..

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీని అడ్రస్ లేకుండా చేయగలిగితే ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనుమరుగు అవుతాయి. ఖమ్మంలో ఆ పార్టీకి పునాదులు కూడా లేవు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ అక్కడా పార్టీని బలోపేతం చేసుకోలేకపోయారు. నల్లగొండలో కాంగ్రెస్ హవానే కొనసాగుతోంది. ఉద్యమం వేడి ఉన్నప్పుడు మాత్రమే అక్కడ బీఆర్ఎస్ బలంగా కనిపించింది. ఇప్పుడు వరంగల్ ను కూడా రెండో రాజధాని పేరుతో పూర్తిగా బీఆర్ఎస్‌కు దూరం చేయాలని నిర్ణయించారు. రేవంత్ సొంత జిల్లా మహబూబ్ నగర్ తోపాటు ఇతర జిల్లాలలో అక్కడి అవసరాలకు అనుగుణంగా వ్యూహాలు రచిస్తే బీఆర్ఎస్‌కు అత్యంత గడ్డు పరిస్థితి రావడం ఖాయమని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు.

## త్వరలో నగరానికి సీఎం..



సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంతవాసులకు ఎయిర్‌పోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఓఆర్ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటుతో పాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, అండర్ డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలను తయారు చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళా క్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌళిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు నగరానికి రానున్నారు.



# పూడికతీత పనులు షురూ..

- భద్రకాళి చెరువు మత్తడికి గండి
- అడ్డుకున్న మత్స్యకారులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాకతీయ రాజులు వరంగల్ నగరంలో నిర్మించిన భద్రకాళి చెరువు ప్రక్షాళన పనులు ప్రారంభమయ్యాయి. చెరువులో ఉన్న నీటిని నాగారం చెరువులోకి పంపి నీటిని పూర్తిగా తొలగించడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. కాపువాడ వైపు ఉన్న పెద్ద మత్తడిని శుక్రవారం జేసీబీతో తొలగించారు. అయితే పనులు ప్రారంభించిన కొద్దిసేపటికే మత్స్యకారులు వారికి అడ్డుతగిలారు. తమకు ఉపాధి చూపించాకే చెరువులోని నీటిని తీసివేయాలంటూ ఆందోళనకు దిగారు. దీంతో చెరువుకు గండికొట్టే పనులు కొద్దిసేపు నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన అధికారులు మత్స్యకారులతో చర్చలు జరిపారు. పూడికతీత, గుర్రపు డెక్క తొలగించడం ద్వారా మత్స్య సంపద మరింత పెరిగే అవకాశం ఉంటుందంటూ నచ్చజెప్పారు. దీంతో అధికారుల హామీకి తలొగ్గని మత్స్యకారులు తమ ఆందోళనను విరమించారు. దీంతో మత్తడికి గండి కొట్టే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రోజుకు 500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసేలా ప్రణాళికలు రూపొందించారు. నాగారం చెరువు వరకు నీటికి ఎలాంటి అడ్డు ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# మానవ మేధస్సుకు మించింది లేదు

- కేయూ వీసీ ప్రతాప్ రెడ్డి




**వరంగల్ వాయిస్, కేయూ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంటే ఉపాధ్యాయుడు గొప్పవాడని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్ లో ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి అధ్యక్షతన శుక్రవారం ఒక రోజు కార్యశాల కేసు మెథడ్ పై నిర్వహించిన సమావేశంలో వీసీ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు యూనివర్సిటీ ప్రమాణాలు పెంచే దిశగా అడుగులు వేయాలన్నారు. విద్యార్థి నైపుణ్యాల పెంపులో భాగంగా ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థి కావాలి అన్నారు. కృత్రిమా మేధా విస్తృతి తరుణంలో ఉపాధ్యాయుల పాత్ర అనంతం అన్నారు. మానవ మేధస్సుకు మించింది లేదు అన్నారు. ఆలోచన ప్రక్రియ నైపుణ్యాలు, సమస్య పరిష్కారం నైపుణ్యాలు, నిర్ణయం తీసుకోవడంలో నైపుణ్యాలు పెంచే దిశగా కార్యశాల ఉండాలన్నారు. సిలబస్ లో తీసుకొచ్చిన మార్పులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య కట్ల రాజేందర్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.ఓం ప్రకాష్, ఆచార్య పి.కృష్ణమాచారి, ఆచార్య కె.రాజి రెడ్డి, ఆచార్య రాజేశం ప్రసంగించారు. ఆచార్య వరలక్ష్మి, ఆచార్య ఎస్.నరసింహ చారి, డాక్టర్ కటకం ఫణింద్ర, డాక్టర్ ప్రగతితో పాటు అనుబంధ కళాశాల కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## 11న బాలగోపాల్ స్మారక ఉపన్యాసం..

'డాక్టర్ కె.బాలగోపాల్ 14 వ స్మారక ఉపన్యాస కార్యక్రమం' నవంబర్ 11 వ తేది ఉదయం 11 గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నిర్వహిస్తునట్టు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ప్రముఖ న్యాయవాది జహ ఆరా 'స్త్రీల హక్కులు న్యాయ వ్యవస్థ యొక్క పాత్ర' అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అ ప్రకటనలో కోరారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశం మేరకు పోస్టాఫీస్ జంక్షన్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ కేక్ కట్ చేసి సీఎం జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గడీల పాలన నుంచి ప్రజా పాలన తెచ్చిన గొప్ప నాయకుడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల కోసం పాటుపడుతున్న గొప్ప నాయకుడన్నారు. రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని తెలంగాణ ప్రజలందరికీ, దేశ ప్రజలందరికీ సేవ చేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, సందేల లాజర్, మంద శ్రీనివాస్, దొడు నాగరాజ్, ఇనుగాల శరత్, గూడ నవీన్, యోగి, కొమ్ము అమర్, పోలేపాక యాకూబ్, కంచ



వేణు, మార్క్ శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద, కొండపర్తి శ్రీలత, రామగిరి, శ్రీవిద్య, గూడ లావణ్య, ఓరుగంటి రేణుక, పొడిశెట్టి సరళా దేవి, దామెరకొండ విజయలక్ష్మి, స్వప్న, 27వ డివిజన్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు గొల్లపల్లి హరికృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్దార్ జస్వీర్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ లో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో నెహ్రూ సెంటర్ వద్ద ఘనంగా వేడుకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై కేక్, స్వీట్స్ బాణసంచాలు పేల్చి, ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్టంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రుణమాఫీ చేసి ప్రతి ఒక్క రైతు కళ్లల్లో ఆనంద భాష్పాలు చూసినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను అన్ని కులాలను, అన్ని మతాలను తారతమ్యం లేకుండా సక్రమంగా నడిపిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, మహిళా వింగ్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూఐ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గణపురంలో..



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. కేసీఆర్ కేటీఆర్ ల నిరంకుశత్వాన్ని ఎదిరించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్, పార్టీ నేతలు చోటేమియా, వి.నారాయణ, వి.అశోక్, ఎం.శివశంకర్ గౌడ్, కే.శ్రీనివాస్, కే.ఎల్ల స్వామి, వి,కృష్ణ, దేవేందర్, ఎం.రాజయ్య, భువన సుందర్, పి.శంకర్, బి.రాజమౌళి, కే.కుమార్, నాగపురి మొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్ లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం 42వ డివిజన్ రంగశాయిపేటలోని బొడ్రాయి సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్" మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో బోలుగొడ్డు అనిల్, కర్ర కుమార్, అవునూరి కుమారస్వామి, ఎండీ బషీర్, పూసల కిరణ్, విలాసాగరం శ్రీనివాస్, జునుక రమేష్, మునుకుంట్ల చంద్రమౌళి, కంచ మల్లయ్య, మజ్జిగ తిరుమల్, శంకేసి అనిల్, పాలకుర్తి సుమన్, రోడ్డ రంజిత్, పాకాల మనోహర్, దేవనూరి వెంకటేశ్వర్లు, ఏలుగు అశోక్, కత్తెరపల్లి వేణు, ఆడెపు రఘు, అంబటి రమ తదితరులు పాల్గొన్నారు.

## కరీమాబాద్ లో..



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవితో పాటు స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణుగోపాల్, డివిజన్ ముఖ్య నాయకులు శివమూర్తి, నరిగ శ్రీను, నాగపురి క్రాంతి, బతిన్ రంజిత్, కొండ సూరి, మారపాక శ్రీను, గోదాసి శ్రీను, బండి బాచి, యాకూబ్, అనిల్, కిరణ్, అంకూస్, వినీత్, జబ్బర్, బండి రాజమణి, విజయ, స్వప్న, సునీత, రమాదేవి, సునీత, కవిత, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ లో..



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు 37వ డివిజన్ తూర్పు కోట హనుమాన్ సెంటర్, పడమర కోట చమన్ సెంటర్ లో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అందరు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సేవచేస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతూ ప్రజల ఆశీర్వాదం పొంది ముఖ్య మంత్రిగా ముందుకు సాగుతున్నారన్నారు. రాబోయే కాలంలో మరిన్ని మంచి కార్యక్రమాలు, పథకాలు తీసుకొచ్చి భవిష్యత్తులో మరింత అభివృద్ధి పదంలోకి తీసుకురావాలని అలాగే ఆయురారోగ్యాలతో బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు బెడద వీరన్న, సంగరాబోయిన చందర్, అల్లం కేశవరాజు, బోలుగొడ్డు శ్రీనివాస్, ఆరసం రాంబాబు, కృష్ణ, బంగారి శ్రీనివాస్, కర్ణాకర్, రాణి, లత, ప్రవీణ్, షబ్బీర్, రాంబాబు, అభిషేక్, రాజు బోలేషా, ప్రతాప్, కిరణ్, సారంగపాణిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల పంపిణీ..



**వరంగల్ వాయిస్, నడికూడ :** రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా శ్రమిస్తున్న ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ కోగంటి తిరుపతి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల పిల్లలకు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు బైరపాక భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కంఠాత్మకూర్ రాజు, కోశాధికారి బొమ్మకంటి విజేందర్, సీనియర్ నాయకులు సామాజి రాజమల్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి నరేష్, కుమ్మరి అన్వేష్, సీనియర్ నాయకులు బుస్స రమేష్, మంతపురి సదానందం, తీగల సమ్మయ్య, గుడికందుల మొగిలి, పల్లెబోయిన రవి, బైరపాక మొగిలి, మేకల పోశయ్య, మేకల శంకర్ పాల్గొన్నారు.

## మెగా రక్తదానం శిబిరం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరకాల పట్టణం మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎండీ అలీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, పరకాల పట్టణం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మైనారిటీ సోదరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచకూట శివాలయ ప్రతిష్ఠాపన మహోత్సవం

## హాజరైన మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలోని పంచకూట పార్వతీదేవి సమే మహాదేవ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణోత్సవానికి పట్టువస్త్రాలు సమర్పించారు. వేద పండితులు చల్లా దంపతులకు ఆశీర్వచనం చేయగా, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. 11వ శతాబ్దపు కాలం నాటి ఈ ఆలయాన్ని పునః నిర్మాణం చేయాలనే సంకల్పంతో ఐదు ఏండ్లు కృషిచేసిన ఆలయ పునః నిర్మాణ కమిటీని అభినందించారు. సహకరించిన దాతలకు, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ పరమేశ్వరుడి దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# స్టిక్కరింగ్ చేయని ఇండ్లను కూడా సర్వే చేస్తాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్ వద్ద గల లిస్ట్ లో ఇంటి నెంబర్ లేక ఇంటికి స్టిక్కరింగ్ చేయని ఇండ్లకు కూడ సర్వే చేసి వివరాలు సేకరిస్తారని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. 17/6వ బ్లాక్ లో ఎన్యూమరేటర్ ఎన్.రమాదేవి చేపట్టిన స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు. కొందరి ఇంటి నెంబర్ లిస్ట్ లో లేక గుబులు చెందుతున్నారని ఆయన అన్నారు. మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ లకు మీ కుటుంబ వివరాలు సంపూర్ణంగా తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం చేపట్టిన సర్వే వలన అన్ని కులాల వివరాలతో పాటు కుటుంబం స్థితి గతులు తెలుస్తాయని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్, సంకతాల మురళి కృష్ణ, కోరే సాంబమూర్తిలు ఉన్నారు.

# ఆర్డీఓ రమేష్ కు సన్మానం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కొత్తగా జిల్లాలో పదవీ బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాథోడ్ రమేష్ ను శుక్రవారం సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారి, సరళ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని ట్రిబ్యునల్ కోర్టుకు వస్తున్న కేసులు, ఇప్పటి వరకు పని చేసిన తీరును డాక్టర్ అనితా రెడ్డి వివరించారు. ఇక ముందు పనిచేయాల్సిన విషయాల గురించి చర్చించారు. ఆర్డీఓ రమేష్ సానుకూలంగా స్పందిస్తూ సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు ద్వారా వృద్ధులకు మరిన్ని సేవలు అందిద్దామని, సీనియర్ సిటిజన్స్ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిద్దామని, కలిసి కన్వర్జెన్సితో పని చేద్దామని తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ తో నడపబడుతున్న సీనియర్ సిటిజన్స్ మాసపత్రికను రమేష్ కు అందజేశారు. డాక్టర్ చంద్రమౌళి, దేవాచారి, సరళ కుమారి, రజినీకాంత్ పాల్గొన్నారు.

# ప్రైవేటు కాటన్ మిల్లులతో సీసీఐ కుమ్మక్కు

● రైతు సంఘం నేత భూక్యా చందు నాయక్



**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నేటికీ సుమారు నెలరోజులు గడుస్తున్నప్పటికీ తూతూ మంత్రంగా కేవలం 11వేల కింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయడం సిగ్గుచేటైన విషయమని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందు నాయక్ అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు పరోక్షంగా జిల్లాలోని 15 పత్తి కాటన్ మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారని భూక్యచందు నాయక్ విమర్శించారు. ఈ సందర్భంగా రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చందు నాయక్ మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసిన నాటి నుంచి జిల్లాలో సుమారు 85 వేల క్వింటాళ్ల పత్తిని ప్రైవేటు వారు క్వింటాకు రూ.5500 నుంచి 6500 వరకు ధరకు కొనుగోలు చేయడం ద్వారా క్వింటాకు రైతులు రూ.1000 నుంచి 1500 రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, జిల్లా కలెక్టర్ తక్షణమే సీసీఐ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను వివిధ కారణాలతోని నలుపు, ఎరుపు కలర్ వచ్చిందని, పొడుగు గింజ పింజ రకం తేడాలు ఉన్నాయని, టెస్టింగ్ లో వివిధ తేడాలు వస్తున్నాయని చిన్నచిన్న టెక్నికల్ కారణాలను చూపుతూ సీసీఐ కేంద్రాలకు తీసుకొచ్చిన రైతుల పంటను రిజెక్ట్ చేస్తునారని తెలిపారు. తద్వారా ప్రైవేటు వారు తక్కువ ధరకు కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. సీసీఐ అధికారుల తీరు రైతులకు సహకరించే విధంగా లేదని విమర్శించారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలో జరుగుతున్న ఉచిత గాలికుంటు ఎఫ్ఎండీ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి హైదరాబాద్ వీబీఆర్ఐ నుంచి ఎఫ్ఎండీ పర్యవేక్షణ అధికారి డా.ఆర్.రజని జిల్లాలో పర్యటించి టీకాల కార్యక్రమం జరుగుతున్న దామెర, సీతనాగారం, పెంబర్తి తదితర గ్రామాలను ఆకస్మికంగా సందర్శించారు. టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి సిబ్బందికి కోల్డ్ చైన్ పాటించాలని సిబ్బందికి, రైతులకు తగు సలహాలు, సూచనలు అందించారు. ఈ వ్యాధి సోకిన పశువులకు కాళీ గిట్టల మధ్య నోటిలో పుండ్లు వచ్చి పశువు మీద బలహీన పడుతుందని గర్భస్రావం మేత మేయకపోవడం బలహీన పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. కాబట్టి, వ్యాధి రాకముందే వ్యాధి నివారణగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశుపోషకులు తమ పశువులకు తప్పక వేసుకొని సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని 'గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా 'ప్రకటించే విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా.వెంకట నారాయణ, ఏడీలు డా.శ్రీనివాస్, డా.నాగమణి, డా.శ్రీదేవి, వీఏఎస్ లు డా.క్రాంతి, డా.అర్చన, డా.దీపిక, వీఎల్ఓలు బింగి సురేష్, లక్ష్మణ్, అజిమ్ పాషా, రమేశ్ పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్లకు సన్మానం



**వరంగల్ వాయిస్, నెలికుదురు :** తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లుగా శుక్రవారం నెల్లికుదురు మండలం నుంచి కాలేరు మల్లేశం, జాగిరి యాక సాయిలు, తుళ్ల నరేందర్, గుగులోత్ భాస్కర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ తరుపున, మండల ప్రజల తరుపున జిల్లా సీనియర్ నాయకులు మాజీ బ్లాక్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, మాజీ వైస్ ఎంపీ పిజెల్ల వెంకటేష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి, ఇట్టే దేవేందర్ రెడ్డి, కుమ్మరికుంట్ల మౌనేందర్, కంకి ఎల్లారెడ్డి, దాసరి ప్రకాష్, డోనికాని శ్రీనివాస్, పేరుమాండ్ల మల్లేశం, తాళ్ల సతీష్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్, పిడుగు రాము, తెప్ప శ్రీకాంత్, అశోధ భీముడు, మండల యూత్ అధ్యక్షుడు మద్ది రాజేష్, మాదరి ప్రశాంత్, జంగా వంశీ, గడ్డమీద వేణు, బానోత్ రమేష్, రాంచంద్రా రెడ్డి, ఎల్ఐసీ వెంకన్న, బాబురావు, శ్రీనివాస్ నాయక్, గుగులోత్ రాజు నాయక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలి

## డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని నాగయ్య పల్లి గ్రామానికి చెందిన దళితుల శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని జీవో నెంబర్ 1234 ప్రకారం ప్రభుత్వ నిధులతో అన్ని వసతులు కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి డీబీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా నాగయ్యపల్లె గ్రామానికి చెందిన దళితులు అప్పటి పట్టాదారుల నుంచి భూమిని కొనుగోలు చేసి శ్మశాన వాటికలో శవాలను పూడ్చి పెట్టుకుంటున్నప్పటికీ రికార్డులో నమోదు కాలేదన్నారు. వెంటనే శ్మశాన వాటిక పేరుతో రికార్డుల్లో నమోదయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తానని జీవో 1234 ప్రకారం ప్రభుత్వ నిధులను విడుదల చేయిస్తానని, రికారులో పేరు ఎక్కేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు గిన్నారపు శ్రీకాంత్, మాదాసి సుదర్శన్, మాదాసి నవీన్, ఎస్సీ కుల పెద్ద మనిషి మాదాసి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన జీతాలు తక్షణమే అమలు చేయాలి

**➲ సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామస్వామి**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పాత బీట్ బజార్ లో కిరాణం అండ్ అనాజ్ దుకాణాలలో పనిచేస్తున్న గుమాస్తా కార్మికులకు గతంలో పెరిగిన జీతాలు అమలు కావడం లేదని, షాప్ టు షాపు తిరిగి సర్వే నిర్వహించి గుమాస్తా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరంలో కిరాణం అనాల్ సెక్షన్ లో పనిచేస్తున్న గుమాస్తా కార్మికులకు పెరిగిన జీతాలు అమలు చేయడం లేదన్నారు. రూ. 2000 పెరిగితే రూ.500,1000, 1500 వరకు మాత్రమే యజమాన్యం ఇస్తున్నారన్నారు. పెరిగిన జీతం ఇవ్వమని అడిగితే నీ ఇష్టం ఉంటే ఉండు లేకుంటే వెళ్లిపొమ్మని కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మహిళా గుమాస్తాలకు అసలే పెంచడం లేదని, సంవత్సరాల తరబడి చేస్తున్న అతి తక్కువ వేతనాలతో రోజుకు 12 గంటలు పనిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. గుమాస్తాలకు పని భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డు లాంటివి లేక చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చఏశారు. ఇప్పటికైనా పెరిగిన వేతనాన్ని తక్షణమే అమలు పరచాలని, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, సర్వీసు సౌకర్యాలు కల్పించాలని కిరాణం అండ్ అనాజ్ సెక్షన్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే జీతాలు పెరిగేంత వరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమార్, అశోక్, అనిల్, వెంకటేశ్వర్లు, రాధిక, రమ్య, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గడదాసు మణికంఠకు బంగారు పతకం




**వరంగల్ వాయిస్, గోవా :** ఎఫ్ఎస్ కే వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రముఖ కరాటే కోచ్ గడదాసు మణికంఠ మరోసారి బంగారు పతకం సాధించారు. శుక్రవారం గోవాలో జరిగిన ప్రపంచ స్థాయి ఎఫ్ఎస్ కేఏ కరాటే ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాలోని ప్రముఖ కరాటే మాస్టర్ గడదాసు మణికంఠ కటాస్ విభాగంలో బంగారు పతకం సాధించడం విశేషం. మణికంఠ గతంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటి పలువ పతకాలు, ప్రశంసా పత్రాలను సైతం కైవసం చేసుకున్నారు. ఈ బంగార పతకంతో ఆయన పతకాల జాబితాలో మరో పతకం చేరినట్లయ్యింది. వరంగల్ నగరంలో పలు పాఠశాలల్లో గడదాసు మణికంఠ దాదాపు 500 మంది విద్యార్థులకు కరాటే, మార్షల్ ఆర్ట్స్, ఫిట్ నెస్ విభాగాలలో శిక్షణ ఇస్తున్నారు. ఆయన బంగారు పతకం సాధించడం పట్ల వరంగల్ నగర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, కరాటే మాస్టర్లు, కోచ్ లు, తదితరులు మణికంఠకు అభినందనలు తెలిపారు.

# 29వ డివిజన్ రామన్నపేటలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా 29వ డివిజన్ లోని రామన్నపేట గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో జరిపిన వేడుకలకు ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బడి పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఆరు గ్యారంటీలు పూర్తిచేసుకుని కులగనన సర్వే ద్వారా అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కులగణ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని సమాచారాన్ని పూర్తిగా అందించి ప్రభుత్వ పథకాలను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు ఫుర్ఖాన్, వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహాల్, సీనియర్ నాయకులు శ్రీరాముల సురేష్, అబ్దుల్ అలీమ్, మహేష్, సురేష్, రెహమాన్ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జి బాలు, మహిళా నాయకురాలు పద్మ, నాగమణి, కృష్ణవేణి పోలింగ్ బూత్ కన్వీనర్లు పార్టీ ముఖ్య నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాణ్యతతో కూడిన సమాన విద్యను అందించాలి




**వరంగల్ వాయిస్, నర్సంపేట :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్య అంటూ దేశంలో అసమానతలతో కూడిన విద్యా విధానాన్ని పెంచి పోషిస్తూ, కొనసాగిస్తున్నారని, తక్షణమే విద్యార్థులందరికీ కుల ,మత, ఆర్థిక తారతమ్య భేదాలు లేకుండా ఉచితంగా నాణ్యమైన ఒకే రకమైన సమాన విద్యను అందించాలని పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు అలువాల నరేష్ లు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో పీడీఎస్ యూ విద్యార్థి అమరవీరుల చిత్రపటాలకు పూలతో ఘనంగా నివాళులర్పించి, వారి పోరాట త్యాగాలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు, అలువాల నరేష్ లు మాట్లాడుతూ దేశంలోని దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూజీసీ ఫెలోషిప్స్ అందించకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రూ.6,500 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యా రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా కాషాయీకరించి విద్యార్థుల్లో కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నదని తెలిపారు. విద్యార్థులంతా కులమతాలకతీతంగా ప్రశ్నించే తత్వాన్ని, ప్రగతిశీల భావజాలంతో కూడిన శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను, దేశ లౌకిక వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యల పరిష్కారం , విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడుతూ విప్లవ విద్యార్థి ఉద్యమంలో అమరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్నల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నర్సంపేట డివిజన్ నాయకులు రాజు, అభిరామ్, సంపత్, రాజేష్, రాహుల్, వినీత్, హర్షవర్ధన్, వివేక్, సృజన, మౌనిక, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గడ్డం కేశవమూర్తి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కొండా సీమాదేవి–రఘురాం ప్రసాద్ (రాము) దంపతుల కనిష్ఠ పుత్రిక మనస్విని– రోహిత్ వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ వాయిస్ ఎడిటర్,రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత గడ్డం కేశవమూర్తి, ధీం బాయ్ టీవీ సీఈవో, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత, ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బాసాని ప్రకాశ్, ప్రముఖ రియల్టర్ బంక భాస్కర్ తదితరులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరి దాంపత్య జీవితం సుఖశాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# 8 లక్షలు చేప పిల్లల పంపిణీ



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని ఏడు గ్రామాల కుంటలు చెరువులలో శుక్రవారం జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ 8 లక్షల వివిధ రకాల చేప పిల్లల్ని పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవ్వ, బొచ్చ, బంగారు తీగ రకాల చేప పిల్లలను పోసినట్లు తెలిపారు. బసవరాజు పల్లి, ధర్మ రావుపేట, కొండాపురం, కర్కపల్లి, గణపురం, తిమ్మాపురం గ్రామాలలోని చెరువులు, కుంటలలో ఆ చేప పిల్లల్ని పోసినట్లు పేర్కొన్నారు. చేప పిల్లలు ఆరు నెలల్లో 1 కిలోకి పైగా పెరిగి మార్కెట్ కు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సంఘాల నాయకులు బోయిన సాంబయ్య, చాడ కృష్ణస్వామి, మల్లవేని రాజు, కొంతం గణపతి, మునిగల రమేష్, ఆకుల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.తమ మత్స్య సంఘానికి చేప పిల్లల్ని పోయించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు మత్స్య సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయ సేవలపై అవగాహన ర్యాలీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు , సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ రాజీ మార్గమే రాజమార్గం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ న్యాయమూర్తి సురేష్ మాట్లాడుతూ దారిద్య్ర రేఖకు దిగువన ఉండి న్యాయవాదిని నియమించుకోలేని నిరుపేదల కోసం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా అందించే ఉచిత న్యాయవాద సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కక్షిదారులు సమన్వయంతో వ్యవహరించి రాజీమార్గం ద్వారా అన్ని కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. క్రిమినల్ కేసులు, బ్యాంకు ధావాలు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాల కేసులతో ఏళ్ల పాటు కోర్టుల చుట్టూ తిరిగే కక్షిదారులు రాజీ మార్గం శాశ్వత పరిష్కారం చూపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ న్యాయవాది సురేష్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి తిరుపతి పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, నవంబర్ 08, 2024

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సింగరేణి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వేముల మల్లేష్-లక్ష్మి రెండవ పుత్రుడు వేముల సందీప్-మౌనిక వివాహ వేడుకలకు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎంహనుమకొండ జిల్లా అధ్యక్షుడు బత్తుల విష్ణుమూర్తి, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం శివ ఆధ్వర్యంలో ..



**వరంగల్వాయిస్, ధర్మారం :** జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండా దంపతుల ఆదేశాల మేరకు బొల్లం శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని 16 డివిజన్ ధర్మారం గ్రామంలో పేదలకు బట్టల దుప్పట్లను, గొర్రెకుంటలో గల వృద్ధ ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొల్లం శివ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న కొండా దంపతులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మండలంలోని అమినాపురం శివారులో ఉన్న మున్నూరు కాపు కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం మున్నూరు కాపు కులస్థుల వివాహ మహోత్సవానికి గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు చందా గోపి, ప్రధాన కార్యదర్శి కమటం స్వామి, జర్నలిస్టు బత్తుల ప్రభాకర్, కమటం స్వామి, సింగంశెట్టి ఏకాంతం, ఆకుల సుధాకర్, నూకల వెంకటేశ్వర్లు, దామరకొండ ప్రవీణ్‌కుమార్, కమటం శ్రీధర్, పిన్ని రాము తదితరులు పాల్గొన్నారు.

# నవతరం పూలే రేవంత్ రెడ్డి

### ● పాస్ రాష్ట్ర అధ్యక్షుడు సంగని మల్లేశ్వర్



**వరంగల్ వాయిస్, కేయూ :** మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, పూలే ఆశయాలను కొనసాగిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నవతరం పూలే అని పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ కొనియాడారు. విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనకబడడానికి కులగణన లేకపోవడమే కారణమని సంగని మల్లేశ్వర్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో పూలే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ హాజరై కేక్ కట్ చేసి సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం అయన మాట్లాడుతూ కులగణన చేపట్టి బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కులగణన ద్వారా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశంలోనే ఎక్కువ జనాభా ఉన్నటువంటి బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బీసీ కులగణన చేపట్టి బీసీల జీవితాలను మార్చేందుకు కంకణం కట్టుకొని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కులగణన చేపట్టడం శుభపరిణామం అని, భవిష్యత్తులో దామాషా ప్రకారం వివిధ పదవులలో అర్హత గల బడుగులకు అవకాశాలు దక్కుతాయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందా మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి బాబు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ వంగాల సుధాకర్, కేయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ మంద వీరస్వామి, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరేగంటి నాగరాజు, కాకతీయ విశ్వవిద్యాలయం ఇంచార్జి శ్రీకాంత్, పాస్ నాయకులు డాక్టర్ దడబోయిన శ్రీకాంత్ యాదవ్, బోళ్ల వీర ప్రతాప్, బేరే కేదారి, విద్యార్థి నాయకులు రాజకుమార్, నగేష్, అళోజి, చరణ్, మనోజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కోతలపై హార్వెస్టర్లతో సమీక్ష



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రైతులకు నష్టం జరగకుండాఉండేందుకు హార్వెస్టర్లు వరి కోతపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరికోత యంత్రం యజమానులతో (హార్వెస్టర్లతో) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంట పూర్తిగా వరి నారుమల్లు ఎండిపోయాక మాత్రమే వరి కోతలు చేపట్టాలని హార్వెస్టర్లకు సూచించారు. మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులచే మండలాల వారీగా రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి రైతులు పండించిన వరి పంట కోతకు ఎప్పుడు వస్తాయనే విషయంపై క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు నిర్ధారించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధను ఆదేశించారు. రైతుకు లాభం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ ఇంచార్జి, డీఆర్వో విజయలక్ష్మి, ఆర్డీవో జి.లక్ష్మి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీసీఎస్ఓ కిష్టయ్య, డీఎంఓ సురేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కింగ్ ఆఫ్ ద మోరల్స్ కార్తీక్..క్వీన్ ఆఫ్ ద మోరల్స్ శ్రీమణి




**వరంగల్ వాయిస్, దుగ్గొండి :** ప్రతి ఏటా పరికిపండ్ల కన్నయ్య మెమోరియల్ ట్రస్ట్ ఇచ్చే పాఠశాల స్థాయి కింగ్ ఆఫ్ ద మోరల్స్ అవార్డును ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న కార్తీక్, క్వీన్ ఆఫ్ ద మోరల్స్ అవార్డును 10వ తరగతి చదువుతున్న శ్రీమణి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరికిపండ్ల కన్నయ్య మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరం ఉత్తమ నైతిక విలువలు పాటించే విద్యార్థులకు బాలుర విభాగంలో కింగ్ ఆఫ్ ద మోరల్స్, బాలికల విభాగంలో క్వీన్ ఆఫ్ ద మోరల్స్ అనే అవార్డు ఇస్తూ వారిలో ఉత్తమ నైతిక విలువలు పాటించే సాంప్రదాయాన్ని ప్రోత్సహించడం సమాజానికి మంచిది అన్నారు. ఉత్తమ నైతిక విలువలు పాటించే విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. కన్నయ్య మెమోరియల్ ట్రస్ట్ ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలలో పాల్గొన్న వారికి బహుమతి ప్రదానం జరిగింది. అలాగే, క్లాస్ ఫస్ట్ వచ్చిన వారికి 100 శాతం హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మధుసూదన్, శ్రీనివాస్, గీత, సుమలత, సుధీర్ కుమార్, కమలాదేవి, వెంకన్న, ప్రదీప్ పాల్గొన్నారు.



# నిన్ను బతకనివ్వం

## సల్మాన్‌ఖాన్‌కు మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్

సల్మాన్ ఆప్త మిత్రుడు, ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అనంతరం బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్‌ని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు సల్మాన్‌కి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసారు. తాజాగా మరోసారి సల్మాన్‌కి ఛాలెంజ్ విసురుతూ ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేశారు. సల్మాన్ ఖాన్‌ని సపోర్ట్ చేస్తూ ఒక గేయ రచయిత పాట రాశారు. ఇందులో లారెన్స్ బిష్ణోయ్ పేరును కూడా ప్రస్తావించడంతో కొందరు ముంబై ట్రాఫిక్ పోలీసులకు కాల్ చేశారు. ఆ పాట రాసిన గేయ రచయిత నెల రోజుల్లో దారుణమైన పరిస్థితి ఎదురుకోవాల్సిందని, ముందులాగ రచనలు చేయలేరని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఇక సల్మాన్‌కి దమ్ముంటే సదురు రచయితకి ఎం కాకుండా కాపాడుకోవాలిని ఛాలెంజ్ విసిరారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మరోవైపు సల్మాన్ ఖాన్‌ని వరుస బెదిరింపు కాల్స్‌తో ఆందోళనపరిచిన కొందరు ఇప్పుడు 'షారుఖ్ ఖాన్'ని టార్గెట్ చేశారు. ఎవరు ఊహించని విధంగా ఇప్పుడు కొందరు బాలీవుడ్ 'బాద్ షా' షారుఖ్‌ని టార్గెట్ చేశారు. చంపేస్తామని కాల్ చేసి బెదించారు. దీంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగారు. దీంతో ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే ఈ కాల్ చేసింది ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ నివాసి ఫైజాన్‌గా గుర్తించినట్లు తెలిసింది. మూలలను గుర్తించిన పోలీసులు రాయ్‌పూర్ లో విచారం చేపట్టారు.





# భారీగా మూడు

## అధికారికంగా ప్రకటించిన హోంబలే ఫిల్మ్స్

ప్రభాస్ కెరీర్‌లో బాహుబలి హిట్ తర్వాత కొన్ని రోజులు ఫ్లాప్స్ సతమతయ్యాడు. ఒక్క బ్లాక్ బస్టర్ హిట్ ఇవ్వండి ఎవరైనా అంటూ డార్లింగ్ ఫ్యాన్స్ కసి తీరా కోరుకున్నారు. ఆ క్రమంలోనే వచ్చిన మూవీ 'సలార్'. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాటేరమ్మ జాతర చేసి కలెక్షన్ల బ్లడ్ సునామీని సృష్టించింది. తర్వాత ప్రభాస్ 'కల్కి'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకొని టాలెంటెడ్ డైరెక్టర్లతో వరుస సినిమాలు చేస్తుండటంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. ఈ ఆనందాన్ని రెట్టింపు చేస్తూ.. 'సలార్' మూవీ నిర్మాతలు అదిరిపోయే అప్డేట్ అందించారు. అది 'సలార్ 2' గురించేమో అని భ్రమపడకండి, అంతకు మించిన అప్డేట్. ఇంతకీ ఆ అప్డేట్ ఏంటంటే.. ప్రభాస్ కెరీర్ కాస్త ఇబ్బందులో ఉన్నపుడు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'సలార్' సినిమా ఎంత రిలీఫ్ ఇచ్చిందో అందరికి తెలిసిందే. అయితే మరోసారి ప్రభాస్ ఫ్యాన్స్‌కి బిగ్ ట్రీట్ ఇవ్వడానికి హోంబలే ఫిల్మ్స్ ఎవరు ఊహించని ప్లాన్ చేసింది. ప్రభాస్‌తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది. ఈ మూడు సినిమాలని 2026, 2027, 2028లలో రిలీజ్ చేయనున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించింది. 'సలార్ 2' రిలీజ్‌తో ఈ జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది.






# ఇడ్లికడైతో ధనుష్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.



# పుష్ప.2 ఇక రచ్చరచ్చే

## ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల

తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రగతి పథంలో తెలంగాణ

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మహిళలందరూ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారన్నారు. యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు లభిస్తోందన్నారు. పేదలందరికీ రేవంతన్న పెద్దకొడుకుగా మారి రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు అమలయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలు ఇబ్బందులు పడకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని ఎంపీ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వరంగల్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితే లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని హర్షం వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం అసలైన రోల్ మోడల్ గా చూపిస్తామన్నారు. 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు.

### దేశంలో అగ్రగామిగా..

సీఎం రేవంత్ రెడ్డి అలుపెరుగని పోరాట యోధుడని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశంలోని అగ్ర రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు, రైతులకు అండగా నిలిచి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్న గొప్ప నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఒకే సారి రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నరు. అయినా కొందరు పనిగట్టుకుని పసలేని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నియంత పోకడలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. బీజేపీ నాయకులకు రాష్ట్రంపై ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్రం నుంచి రూ.50 వేల కోట్లను గ్రాంట్ గా తీసుకు వచ్చి మాట్లాడాలని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైశాలి వీరారెడ్డికి డాక్టరేట్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 'డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ ఎనలిటికల్ అండ్ బయో–ఎనలిటికల్' అనే అంశంపై థీసిస్ చేసినందుకు గాను చైతన్య డీమ్డ్ టు బి యూనివర్శిటీ, హిమాయత్ నగర్, మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నుంచి ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ లో వైశాలి వీరారెడ్డి పీహెచ్ డి పట్టా పొందారు. ఫార్మసీ విభాగం ఆచార్యులు కుమారస్వామి గాండ్ల మార్గదర్శకత్వంలో ఆమె తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతన్య డీమ్డ్ యూనివర్శిటీ ఛాన్సలర్ డాక్టర్ .సి.వి. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.సాత్విక రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఇ.విక్రమ్ రెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ రూబెన్, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.రవీందర్, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ఆచార్య ఎం.జగదీశ్వర్, ఫార్మసీ డీన్ ఆచార్య పి.శంకరయ్య, డీన్, అడ్మినిస్ట్రేషన్, ఆచార్య ఎ.రాజు, బోధన, బోధనేతర సిబ్బంది, సహ–పరిశోధకులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ జి.రాంబాబు తదితరులు వైశాలి వీరారెడ్డిని అభినందించారు.

# యాదగిరి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** కురుమ కుల సంఘం మాజీ ఆర్గనైజర్ పోతురాజు యాదగిరి కురుమ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కరీమాబాద్ కురుమ కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించి రూ.18వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కురుమ కుల నాయకులు కోరే కృష్ణ, కోరే నాగరాజు, మండల కొమురెల్లి, నరిగే శ్రీనివాస్, కోరే నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా హనుమకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నేషనల్ ఎస్సి డిపార్ట్మెంట్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, సయ్యద్ విజయ శ్రీ రాజాలి, మానస రాం ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బోడ డిన్న, నాసిమ్ జా, డివిజన్ అధ్యక్షులు స్రవంతి, తాళ్లపల్లి సుధాకర్, మనోహర్, కుమార్ యాదవ్, వల్లపు రమేష్, నల్ల సత్యనారాయణ, సింగరాపు రవి ప్రసాద్, షేక్ అజ్గర్, రవి కిరణ్, సీనియర్ నాయకులు మందల సమ్మయ్య, పులి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మెరుగైన వైద్యసేవలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మెరుగైన వైద్యసేవలు అందించడంలో వరంగల్ ను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచుతామని వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఫార్మసిస్ట్స్ సమావేశం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రెండు జిల్లాల నూతన వైద్యాధికారులు డాక్టర్ బి.సాంబ శివ రావు, డాక్టర్ ఎ.అప్పయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఐఎన్టీయూసీ చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ఫార్మసిస్ట్ లకు విపరీతంగా పనిభారం ఉన్నందున ప్రతీ పీహెచ్ సీలో ముగ్గురు ఫార్మసిస్ట్ లు ఉండేలా కృషి చేస్తామని, కాంట్రాక్టు ఫార్మసిస్ట్ లందరినీ రెగ్యులర్ చేసేందుకు, అన్ని జోన్స్ లలో ప్రమోషన్ లు గురించి ఉన్నాతాధికారులతో మాట్లాడుతామని, త్వరలోనే ఫార్మసీ ఆఫీసర్ రావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ సాంబ శివరావు గురించి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో అంచెలంచెలుగా ఎదిగి సివిల్ సర్జన్ డీఎంహెచ్ఓగా చాలా సీనియర్ డాక్టర్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో తన సర్వీస్ లో ఎటువంటి మచ్చ లేకుండా నీతి, నిజాయితీతో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాడని, ఇక ముందు కూడా వరంగల్ జిల్లా ప్రజలకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలు అమలులో శక్తి వంచన లేకుండా సేవలు అందించి వరంగల్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చి దిద్దుతారనే నమ్మకం ఉందన్నారు.

తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ విజయ్, డాక్టర్ సుమన్, డాక్టర్ అర్చన, డాక్టర్ అరుణ్, డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ కిరణ్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కిరణ్ రాజ్ హాజరై మాట్లాడుతూ నూతనంగా పదవీ బాధ్యతలు తీసుకున్న వరంగల్, హనుమకొండ జిల్లాల డీఎంహెచ్ఓలకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని, విలేజ్ స్థాయిలో వైద్య సేవలు అందించుటకు తమ వంతు కృషి చేసి రెండు జిల్లాలకు మంచి పేరు తీసుకుని రావడానికి ఎల్ల వేళలా సహకారం అందిస్తామన్నారు. సమావేశం అనంతరం డాక్టర్స్ అసోసియేషన్, ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, సతీష్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఎం.అవినాష్, రెండు జిల్లాల ప్రతినిధులు అజిత, వెంకటేశ్వర్లు, విజయ, సునీత, జాన్సీ, జ్యోతి, సృజన, సరలా రాణి, రాకేష్, అన్వేష్, అనిల్, అంజి, సతీష్, అనిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com